PRGI - TGTEL/25/A0348

జాతీయ తెలుగు దినపత్రిక

Published by
తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్

# సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

సోమవారం 28-09-2026 | పేజీలు : 8 | వెల రు : 2/- | సంపుటి : 2 సంచిక :118 | ప్రచురణ: సూర్యాపేట | ఎడిటర్ : శెట్టి వెంకటేష్

## ఉగ్రవాదం ఉన్నంతకాలం.. మా దాడులకు సిద్ధంగా ఉండండి:

### పాక్‌కు రాజ్‌నాథ్ హెచ్చరిక



జాతీయ భద్రత విషయంలో భారత్ ఎన్నడూ రాజీపడబోదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా వారిని అంతం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేస్తే.. దాని ఫలితానికి సిద్ధంగా ఉండాలని పాకిస్థాన్ (ఘ్నిఎఅర్ఘఅ)ను హెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుంది తప్ప యుద్ధాన్ని గానీ.. మరో దేశ భూభాగాన్ని గానీ కోరుకోదన్నారు. ఎవరిపైనా బెదిరింపులకూ పాల్పడబోదన్నారు. అయితే ఈ మౌనాన్ని బలహీనత అనుకుంటే తగిన రీతిలో బదులిస్తుందని హెచ్చరించారు. జాతీయ మీడియా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

2లో

## 'గేమ్ క్రాఫ్ట్'కు షాక్..

### రూ.442 కోట్ల ఆస్తుల్ని జప్తు చేసిన ఈడీ



దిల్లీ: ఆన్‌లైన్ గేమింగ్ మోసాల ఆరోపణలు ఎదుర్కొంటున్న 'గేమ్స్ క్రాఫ్ట్', సంస్థకు భారీ షాక్ తగిలింది. ఇది వరకే రూ.2,400 కోట్లకుపైగా ఆస్తుల్ని జప్తు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ .. తాజాగా మరో రూ.442 కోట్ల విలువైన ఆస్తుల్ని అటాచ్ చేసింది. సంస్థకు చెందిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు, వాణిజ్య భవనాలు, విల్లాలు, నివాససముదాయాలు, గ్రేమ్ క్రాఫ్ట్ టెక్నాలజీస్ యజమానుల పేరిట ఉన్న స్థిర, చరాస్థులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి.

2లో

## అక్టోబరు 12 నుంచి తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు



తిరుమల: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. చాంద్రమానం ప్రకారం మూడేళ్లకోసారి అధికమాసం వస్తుంది. ఇలావచ్చిన సందర్భాల్లో కన్యామాసం(భాద్రపదం)లో వార్షిక బ్రహ్మోత్సవాలు, దసరా నవరాత్రుల్లో (ఆశ్వయుజం) నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.

2లో

## ఉగ్రవాదాన్ని ఉపేక్షించబోము : మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

- ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్
- భద్రత విషయంలో రాజీ ఉండదు
- ఉగ్రవాదానికి మద్దతుపై కఠిన చర్యలు
- సర్జికల్ స్ట్రైక్స్‌కు పదేళ్లు
- లాంచ్‌ప్యాడ్లే లక్ష్యంగా ఆపరేషన్
- సైనికుల ధైర్యసాహసాలకు ప్రశంసలు
- ఉగ్రవాదంపై దేశం ఐక్యంగా పోరాడాలి
- ఏపీలో పురాతన బావి శుభ్రత వీడియోను మోదీ పంచుకున్నారు





ఉగ్రవాదంపై భారత్ 'జీరో టాలరెన్స్' విధానాన్ని అనుసరిస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ భద్రతకు ముప్పు కలిగించే ఏ చర్యనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఆదివారం 'మన్ కీ బాత్' కార్యక్రమంలో.. టెర్రరిజంపై దేశం అవలంభిస్తున్న విధానాన్ని ప్రధాని వివరించారు. "దేశ భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే శక్తులపై కఠినంగా వ్యవహరిస్తాం. ఉగ్రదాడులకు భారత్ తగిన సమాధానం ఇస్తోంది" అని మోదీ (జూఎ ఎశీఎఱ) పేర్కొన్నారు.

సర్జికల్ స్ట్రైక్స్ చేపట్టి పదేళ్లు అవుతోందని ప్రధాని గుర్తుచేశారు. నాడు ఉగ్రవాదుల లాంచ్‌ప్యాడ్లను ధ్వంసం చేయడమే లక్ష్యంగా 2016లో సదరు ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు. రాత్రికి రాత్రే ఆపరేషన్ పూర్తి చేసి సైనికులు తిరిగి వచ్చారని చెప్పారు. ఉగ్రవాదానికి సంబంధించిన కీలక కేంద్రాలు, శిక్షణ, ఆయుధాలు, నిధుల వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నామని వివరించారు.

ఉగ్రవాదంపై పోరులో సాయుధ బలగాల ధైర్యసాహసాలను ప్రధాని ప్రశంసించారు. దేశ రక్షణ కోసం వారు చేసిన త్యాగాలను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో దేశం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

మాన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని యువత ఓ పురాతన బావిని శుభ్రం చేస్తున్న వీడియోను మోదీ పంచుకున్నారు. చెత్తచెదారంతో కూడిన బావిని యువకులు శుభ్రం చేస్తున్నట్లు అందులో కనిపిస్తోంది. గతంలో జరిగిన కార్యక్రమంలో నంద్యాల జిల్లాలోని పురాతన బావిని శుభ్రం చేయడాన్ని మోదీ ప్రస్తావించిన విషయం తెలిసిందే.

## తెలంగాణలో 2బి బార్‌లకు దరఖాస్తుల ఆహ్వానం



హైదరాబాద్: తెలంగాణలో 41 బార్ల(2బీ)కు రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. క్యూర్ పరిధిలో 14.. మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో 27 బార్లకు దరఖాస్తులను స్వీకరించనుంది. 2బీ బార్ల దరఖాస్తుకు రుసుము రూ.లక్షగా నిర్ణయించారు.

2లో

## హుస్సేన్‌సాగర్ తీరాన 35 వేల మందితో 'పింక్ పవర్ రన్ 3.0'

- రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనకు కదలిన రన్నర్స్
- నెక్లెస్‌రోడ్డుపై పరుగుల పండగ.. మహిళల ఆరోగ్యం, ముందస్తు గుర్తింపుపై చైతన్యం
- 21కే హాఫ్ మారథాన్‌కు పలు దేశాల నుంచి రన్నర్లు.. రూ.75 లక్షల నగదు బహుమతులు
- ప్రముఖులు, క్రీడాకారులు, సినీ తారలతో ఉత్సాహభరితంగా మూడో ఎడిషన్

2లో



## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం రాహుల్ గాంధీ వెనక్కి తగ్గరు



రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

కేంద్ర ఎన్నికల సంఘానికి మద్దతుగా బీజేపీ వకాల్తా పుచ్చుకుని మాట్లాడడం కాదు. ఎన్నికల సంఘం బీజేపీ అనుబంధ సంస్థ కాదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

2లో

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలి

### -రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




2లో

## ప్రజల భూ సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ప్రజల భూ సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న యూఎల్సీ దరఖాస్తులకు మోక్షం లభించిందని మంత్రి పేర్కొన్నారు. యూఎల్సీ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న యూఎల్సీ కేసులను పరిశీలించి క్రమబద్ధీకరించాలని మంత్రి అధికారాలకు ఆదేశాలుజారీ చేశారు. దాని అనుగుణంగా జీవో 455, 456, 747, 92 కింద పెండింగ్ దరఖాస్తులపై తాజా ఉత్తర్వులు జారీ చేసింది. యూఎల్సీ దరఖాస్తుల పరిష్కారానికి మార్గం సుగమమైంది. అర్హత ఉన్న కేసుల్లో నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని ఆదేశించింది. 2016లో గత ప్రభుత్వం యూఎల్సీ భూములపై జీవో జారీ చేసినా అమలు నోచుకోలేదు. 22-ూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు.

2లో

## సర్ పేదలు ఇబ్బందులు పడుతున్నారు

### హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ




సర్ ప్రక్రియపై ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల దేశంలోని పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డాక్యుమెంట్ల కోసం తిరుగుతూ వారి ఆత్మగౌరవం మంటగలుస్తోందని ఆరోపించారు.

2లో

# హుస్సేన్‌సాగర్ తీరాన 35 వేల మందితో 'పింక్ పవర్ రన్ 3.0'

మొదటిపేజీ తరువాయి

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన.. ముందస్తు గుర్తింపు ప్రాధాన్యంపై చైతన్యం.. మహిళల ఆరోగ్య సంరక్షణ, సాధికారతకు మద్దతుగా హైదరాబాద్ పరుగులు తీసింది. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్), సుధా రెడ్డి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన పింక్ పవర్ రన్ 3.0' కు ఆదివారం అపూర్వ స్పందన లభించింది. హుస్సేన్‌సాగర్ తీరంలోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ నుంచి ప్రారంభమైన ఈ మెగా కమ్యూనిటీ రన్‌లో దాదాపు 35 వేల మందికి పైగా పాల్గొన్నారు. తెల్లవారుజామునే నెక్లెస్‌రోడ్ పరిసరాలు రన్నర్లతో కిక్కిరిశాయి. ఆరోగ్యం, ఫిట్‌నెస్, ముందస్తు వైద్య పరీక్షలు, రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం.. హైదరాబాద్‌లో అతిపెద్ద కమ్యూనిటీ ఫిట్‌నెస్ కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచింది.

### నాలుగు విభాగాల్లో పరుగులు

పింక్ పవర్ రన్‌లో నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్, 10 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 3 కిలోమీటర్ల పరుగులు నిర్వహించారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అన్ని వయసుల వారు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఐదేళ్ల చిన్నారులతో పాటు 80 ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం స్ఫూర్తిని చాటారు.

### అంతర్జాతీయ రన్నర్లతో హాఫ్ మారథాన్

21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్‌కు అంతర్జాతీయ స్థాయిలో స్పందన లభించింది. అమెరికా, ఇంగ్లాండ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇథియోపియా, ఉగాండా, శ్రీలంక, ఐస్‌లాండ్, టాంజానియా, బోట్స్వానా, కెన్యా, కెనడా తదితర దేశాల నుంచి రన్నర్లు పాల్గొన్నారు. దేశ, విదేశాలకు చెందిన రన్నర్లతో నెక్లెస్‌రోడ్డుపై అంతర్జాతీయ క్రీడా వాతావరణం నెలకొంది.

### ప్రముఖుల జెండా ఊపి ప్రారంభం

పింక్ పవర్ రన్‌ను తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, ఎంఈఐఎల్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ కృష్ణారెడ్డి, సుధా రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుధా రెడ్డి, హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్, ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ (ఈవీ ట్రాన్స్) ఉపాధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ తదితరులు జెండా ఊపి ప్రారంభించారు.

సినీ నటుడు సిద్దు జొన్నలగడ్డ, మాజీ ప్రపంచ సుందరి ఓపల్ సుచేత, భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్, నారాయణ గ్రూప్ విద్యాసంస్థల డైరెక్టర్ పునీత్, అవినాష్ గ్రూప్ సంస్థల చైర్మన్ అవినాష్ తదితరులు పాల్గొని రన్నర్లలో ఉత్సాహం నింపారు.

### రమాబాయి రాక.. స్ఫూర్తిదాయక కథ

పింక్ పవర్ రన్‌లో మహారాష్ట్రకు చెందిన రమాబాయి రణ్‌వీర్ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బీడ్ జిల్లా అంబాజోగైకి చెందిన 47 ఏళ్ల రమాబాయి.. తన పిల్లల చదువుల కోసం గతంలో చెప్పులు లేకుండా ఐదు కిలోమీటర్లు పరుగెత్తి వార్తల్లో నిలిచారు. ఆమె పింక్ పవర్ రన్‌లో పాల్గొనడం ద్వారా మహిళల పట్టుదల, ఆరోగ్యంపై అవగాహన, సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలిచింది.

### విజేతలకు రూ.75 లక్షల బహుమతులు

వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు నిర్వాహకులు మొత్తం రూ.75 లక్షల విలువైన నగదు బహుమతులు అందించారు. నగదుతోపాటు మెడల్స్, ట్రోఫీలను నిర్వాహకులు, ముఖ్య అతిధులు అందజేశారు. 21కే హాఫ్ మారథాన్ పురుషుల విభాగంలో సునీల్ కుమార్ ప్రథమ స్థానంలో నిలవగా.. మహిళల విభాగంలో సోనమ్ విజేతగా నిలిచారు. 10కే రన్ పురుషుల విభాగంలో హరీష్ షరీన్ తొలి స్థానాన్ని సాధించగా.. మహిళల విభాగంలో వందన పటేల్ విజేతగా నిలిచారు. 5కే రన్ పురుషుల విభాగంలో లవ్ చౌధరి మొదటి స్థానంలో నిలవగా.. మహిళల విభాగంలో అంజలి విజయం సాధించారు.

ఆరోగ్యంపై చైతన్యం పెరగాలి: సీతక్క

మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,

ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. హైదరాబాద్ మొత్తం ఈ కార్యక్రమానికి ఏకమైందని పేర్కొన్నారు. సుధా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పింక్ పవర్ రన్‌లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమన్నారు. సమాజంలో ఆరోగ్యంపై చైతన్యం పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.

### ఆరోగ్యమే నిజమైన సంపద: పీవీ కృష్ణారెడ్డి

ఎంఈఐఎల్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జీవనశైలి వ్యాధులను నివారించేందుకు రోజువారీ వ్యాయామం ఎంతో అవసరమన్నారు. క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. వ్యక్తిగత ఆరోగ్యమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలి నిజమైన సంపద అని పేర్కొన్నారు.

### హైదరాబాద్‌కు ఉత్తమ అనుభవం ఇవ్వాలన్నదే లక్ష్యం: సుధా రెడ్డి

సుధా రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుధా రెడ్డి మాట్లాడుతూ.. పింక్ పవర్ రన్ మూడో ఏడాదికి చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో పెరిగిన తమకు నగరానికి అత్యుత్తమ కార్యక్రమాలను అందించాలన్నదే లక్ష్యమని తెలిపారు. పింక్ పవర్ రన్‌కు తరలివచ్చిన భారీ జనసందోహం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని.. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగిందని చెప్పారు. గణేశ్ నిమజ్జన సందడితోపాటు నగరంలో పింక్ పవర్ రన్ ఉత్సాహం కనిపించిందన్నారు. ఫిట్‌నెస్, ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. ఇక్కడి నుంచి తీసుకెళ్లే ఆరోగ్య స్ఫూర్తిని కుటుంబం, స్నేహితులు, సమాజంలోకి తీసుకెళ్లాలని కోరారు. పింక్ పవర్ రన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఒక సెలబ్రిటీనే అని అభివర్ణించారు.

### రెండోసారి పాల్గొన్న ఓపల్ సుచేత

మాజీ ప్రపంచ సుందరి ఓపల్ సుచేత చువాంగ్‌స్రీ వరుసగా రెండోసారి పింక్ పవర్ రన్‌లో పాల్గొన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడం మంచి లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. 10కే, 5కే పరుగులను ప్రారంభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. రొమ్ము క్యాన్సర్ అవగాహనపై తాను పనిచేస్తున్నందున ఈ కార్యక్రమం తనకు ప్రత్యేకమైనదని తెలిపారు.

### మహిళల సాధికారతకు వేదిక: విజేందర్ సింగ్

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మాట్లాడుతూ.. మహిళలను ఒకచోట చేర్చి వారికి సాధికారత కల్పించే కార్యక్రమంగా పింక్ పవర్ రన్ నిలుస్తోందన్నారు. సుధా రెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని చెప్పారు. అద్భుతమైన వాతావరణం కనిపిస్తోందని.. అందరూ పరుగెత్తుతూ, నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### మంచి కారణం కోసం మంచి కార్యక్రమం: సిద్దు

సినీ నటుడు సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. పింక్ పవర్ రన్ ఎంతో మంచి కారణం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమమన్నారు. ప్రతి ఏడాది సుధా రెడ్డి, పీవీ కృష్ణారెడ్డి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

రన్నర్లలో ఉత్సాహం నింపిన థమన్ సంగీతం

ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. థమన్ నిర్వహించిన ప్రత్యక్ష సంగీత కార్యక్రమం పింక్ పవర్ రన్‌కు మరింత ఉత్సాహాన్ని జోడించింది. రన్ పూర్తిచేసిన రన్నర్లు సంగీత కార్యక్రమాన్ని ఆస్వాదిస్తూ సందడి చేశారు. ప్రముఖులు సైతం రన్నర్లతో సెల్ఫీలు దిగుతూ వారిని అభినందించారు.

### 10కే పరుగులో లారా విలియమ్స్

హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్ స్వయంగా 10కే పరుగులో పాల్గొన్నారు. సుధా రెడ్డి, పీవీ కృష్ణారెడ్డి, ఓపల్ సుచేత తదితరులు 5కే, 10కే పరుగుల్లో పాల్గొని రన్నర్లతో కలిసి పరుగులు తీశారు.

### ప్రతి ఒక్కరిలోనూ ఆరోగ్య స్ఫూర్తి

పింక్ పవర్ రన్ 3.0లో చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, న్యూరోడైవర్జెంట్ వ్యక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంతోపాటు ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యాన్ని ప్రజలకు తెలియజేయడంలో ఈ కార్యక్రమం వేదికగా నిలిచింది.

రొమ్ము క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం, ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం, క్రమం తప్పకుండా

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను

# నేటి తరం ముందుకు తీసుకెళ్లాలి

మొదటిపేజీ తరువాయి

-పాల్గొన్న మంత్రి వివేక్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం రవీంద్రభారతిలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ పద్మశాలి కో- ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ అధ్యక్షతన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111 జయంతి వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే అనిల్ లు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ప్రజా పాలనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బీసీ సామాజిక వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని , దానికి తగ్గట్టుగా మన బీసీ వర్గాలను ఒకటే తాటిపై ఉండి మనకు కావాల్సిన లక్ష్యాలను సాధించుకోవాలన్నారు.

మళ్లీ వచ్చే ఎన్నికల్లో పద్మశాలి కమ్యూనిటీ తరఫున ఐదుగురు ఎమ్మెల్యే లను సాధించుకొని మేము అందరం కలిసికట్టుగా ఉన్నామని నిరూపించాలని

అని మంత్రి పొన్నం అన్నారు. బడుగు, బలహీన వర్గాలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బాపూజీ చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, బీసీల అందరికీ రోల్ మోడల్ కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు . ప్రస్తుతం బీసీ మూమెంట్ ను ముందుకు తీసుకెళ్ళడానికి .. మంత్రి పొన్నం, మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో బీసీల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి తెలంగాణ ఉద్యమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగాలు, పోరాటాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన బీసీలు, అణగారిన వర్గాల హక్కుల కోసం కూడా నిరంతరం పోరాడారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వయస్సును సైతం లెక్కచేయకుండా బాపూజీ ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు . తెలంగాణ సాధన కోసం ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చేవారని గుర్తుచేశారు. 92 సంవత్సరాల వయస్సులోనూ సమస్యలపై న్యాయపోరాటం కొనసాగించారని ఆయన పట్టుదల, ధైర్యం అందరికీ ఆదర్శమన్నారు. బీసీల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని, తమ హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడాలని పిలుపునిచ్చారు. బీసీలందరూ ఒకే వేదికపైకి వచ్చి ఐక్యంగా ఉద్యమిస్తే తమ సత్తాను నిరూపించుకోవచ్చునని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విద్యార్థుల కోసం హాస్టల్ ఏర్పాటు చేసి సేవలందించారని, ఆయన సేవా స్ఫూర్తిని నేటి తరాలు కొనసాగించాలన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును ఒక యూనివర్సిటీకి, హాస్పిటల్ కి ప్రభుత్వం పేరు పెట్టిందని ఆయన ఈ గుర్తు చేశారు. కార్యక్రమంలో హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడెం వెంకటరమణ, హ్యాండ్లూమ్ వైస్ చైర్మన్ జక్కని అనిత, కార్పొరేషన్ ,మెట్టు సాయి కుమార్ , బీసీ సంఘం నేత జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక నారాయణ, కమర్తపు మురళి, అవ్వారి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబరు 12 నుంచి తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

మొదటిపేజీ తరువాయి

నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, పెద్ద రథం, ధ్వజావరోహణం ఉండవు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి వాహనసేవ 7 నుంచి 9 గంటల వరకు జరుగుతుంది. గరుడవాహనసేవ రాత్రి 6.30 నుంచి 11.30 గంటల వరకు జరుగుతుంది.

వాహన సేవల వివరాలు..

అక్టోబరు 11- అంకురార్పణం రాత్రి 7 నుంచి 9 గంటల వరకు
అక్టోబరు 12 - బంగారు తిరుచ్చి ఉత్సవం ఉదయం 9 గంటలకు
పెద్దశేష వాహనం - రాత్రి 7 గంటలకు
అక్టోబరు 13 - చిన్నశేష వాహనం ఉదయం 8 గంటలకు
హంస వాహనం - రాత్రి 7 గంటలకు
అక్టోబరు 14 - సింహ వాహనం ఉదయం 8 గంటలకు
ముత్యపుపందిరి వాహనం - రాత్రి 7 గంటలకు
అక్టోబరు 15 - కల్పవృక్ష వాహనం ఉదయం 8 గంటలకు
సర్వభూపాల వాహనం - రాత్రి 7 గంటలకు
అక్టోబరు 16 - మోహినీ అవతారం ఉదయం 8 గంటలకు
గరుడ వాహనం - సాయంత్రం 6.30 గంటలకు
అక్టోబరు 17 - హనుమంత వాహనం ఉదయం 8 గంటలకు
పుష్పక విమానం - సాయంత్రం 4 గంటలకు
గజ వాహనం - రాత్రి 7 గంటలకు
అక్టోబరు 18 - సూర్యప్రభ వాహనం ఉదయం 8 గంటలకు
చంద్రప్రభ వాహనం - రాత్రి 7 గంటలకు
అక్టోబరు 19 - స్వర్ణరథం ఉదయం 7 గంటలకు
అశ్వ వాహనం - రాత్రి 7 గంటలకు
అక్టోబరు 20 - చక్రస్నానం ఉదయం 6 గంటలకు

# ఉగ్రవాదం ఉన్నంతకాలం.. మా దాడులకు సిద్ధంగా ఉండండి:

మొదటిపేజీ తరువాయి

'ఏదైనా సమస్యను పరిష్కరించడానికి మేము మొదట చర్చలను ఎంచుకుంటాము. అయినప్పటికీ దేశ ప్రజలకు హాని కలిగించే చర్యలు, ఉగ్ర కార్యకలాపాలను ప్రోత్సహిస్తే ఇక చర్చలకు తావుండదు. భారత ప్రతిస్పందన ఊహించని రీతిలో, నిర్ణయాత్మకంగా ఉంటుంది. ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్.. ఇలా ఉగ్ర చర్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది' అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

# తెలంగాణలో 2బి బార్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి



ఈనెల 28 నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మున్సిపాలిటీల్లో గ్రామాల విలీనానికి అనుగుణంగా 2బీ బార్లు ఏర్పాటు చేయనున్నారు. క్యూర్ పరిధిలోని 2బీ బార్లకు ఏడాదికి రూ.44 లక్షలు, నిజామాబాద్ బోధన్ బార్‌కు రూ.42 లక్షలు, మిగిలిన 2బీ బార్‌లకు రూ.30 లక్షలు ఎక్సైజ్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం tgbcl.telangana.gov.in వెబ్ సైట్‌ను పరిశీలించాలని ఎక్సైజ్ అధికారులు కోరారు.

## ప్రజల భూ సమస్యల పరిష్కారమే

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హామీలకు కార్యరూపం దాల్చింది. 22-ఏా సమస్యలపై ఇప్పటికే మూడు కీలక నిర్ణయాలు తీసుకుంది. పలు జీవోల అనుగుణంగా ఇప్పటికే ఉత్తర్వులు వెలువడ్డాయి.

22-ఏాలో ఉన్నా అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి లభించినట్లు అయింది. మిగిలిన 22-ఏా సమస్యలకూ ఫాస్ట్‌ట్రాక్‌లో పరిష్కారం లభించనుంది.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం రాహుల్ గాంధీ వెనక్కి తగ్గరు

మొదటిపేజీ తరువాయి

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు హైదరాబాద్ లో ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.సీఈసీని కాపాడటం కాదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. సీఈసీని సమర్థించడం కాదు. ఆయన నుంచి సమాధానాలు కోరాలని, బీజేపీ నేతలు రాజకీయ వకాల్తా మానుకుని సీఈసీని సమాధానం చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ పోరాటం పదవుల కోసం కాదని , ప్రతి భారతీయుడి ఓటు కోసం అని మంత్రి అన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పోరాడుతామన్నారు.

ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించడం దేశంపై దాడి కాదు. రాజ్యాంగ సంస్థల జవాబుదారీతనాన్ని కోరడమే నిజమైన దేశభక్తి అని మంత్రి తెలిపారు. ప్రశ్న అడిగితే కుట్ర..సమాధానం కోరితే దాడి అనడం బీజేపీ విధానం అని మంత్రి వ్యాఖ్యానించారు.

ఇద్దరు ఎన్నికల కమిషనర్లు 14 అభ్యంతరాలు నమోదు చేసినట్లు కథనాలు వచ్చాయని వివరించారు.

అన్ని నిర్ణయాలూ ఏకగ్రీవమైతే 14 అభ్యంతరాలు ఎందుకు వచ్చాయని ప్రశ్నించారు.

ఫారం--6 మార్పులు, ఓటరు డేటా కేంద్రీకరణపై సీఈసీ వివరణ ఇవ్వాలని మంత్రి డిమాండ్ చేశారు. ఓటర్ల పేర్ల చేర్పులు, తొలగింపులు, అప్పీళ్లపై అభ్యంతరాలకు సమాధానం చెప్పాలన్నారు.

ఓటరు సాఫ్ట్‌వేర్‌లో మార్పులను ఎవరు ఆమోదించారో వెల్లడించాలన్నారు. అన్నీ ఏకగ్రీవమే అనే ఒక్క మాటతో 14 అభ్యంతరాలను చెరిపేయలేరని మంత్రి పేర్కొన్నారు. సుప్రీంకోర్టు పిటిషన్‌లో ఉన్నవి ఆరోపణలు మాత్రమే. ఇంకా నిర్ధారణ కాలేదన్నారు. ఆరోపణలు నిర్ధారణ కాలేదని ప్రజలకు సమాధానం చెప్పకుండా తప్పించుకోలేరని తెలిపారు.

విషయం కోర్టులో ఉన్నా ప్రజల పట్ల సీఈసీ జవాబుదారీతనం కొనసాగుతుందని ఉత్తమ్ స్పష్టం చేశారు. ఓటరు పేరు కంప్యూటర్‌లో ఒక వరుస కాదు. రాజ్యాంగంలో పౌరుడి స్థానం ఉత్తమ్ అన్నారు.

సాఫ్ట్‌వేర్ తప్పిదంతో ఓటు హక్కు పోతే అది టెక్నికల్ గ్లిచ్ కాదని, ఒక్క అర్హుడి పేరు తొలగినా ప్రజాస్వామ్యంలో ఒక గొంతు మూగబోయినట్లేని ఉత్తమ్ అన్నారు. పేదలు, వలస కార్మికులు, యువత సాంకేతిక లోపాలకు మూల్యం చెల్లించకూడదన్నారు. పేరు తొలగించిన ప్రతి అర్హుడికీ సులభమైన అప్పీల్ అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత పేరు చేరిస్తే ప్రయోజనం ఏమిటి? అని ఉత్తమ్ ప్రశ్నించారు. సీఈసీని బీజేపీ సమర్థిస్తే సందేహాలు తొలగవన్నారు.సీఈసీ స్వయంగా ఆధారాలతో సమాధానం చెబితేనే ప్రజల విశ్వాసం నిలుస్తుందని

ఉత్తమ్ చెప్పారు. విశ్వసనీయమైన వివరణ ఇవ్వలేకపోతే జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని

ఉత్తమ్ డిమాండ్ చేశారు.

అవసరమైతే సీఈసీని తప్పుకోవాలని కేంద్ర ప్రభుత్వమే కోరాలని మంత్రి సూచించారు. మా పోరాటం ఒక వ్యక్తిపై కాదు. వ్యవస్థలో పారదర్శకత కోసం అని ఉత్తమ్ స్పష్టం చేశారు.

ఓటును కాపాడితేనే రాజ్యాంగం నిలుస్తుందని ఉత్తమ్ అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం రాహుల్ గాంధీ వెనక్కి తగ్గరని ఉత్తమ్ తెలిపారు.

ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నాలపై కాంగ్రెస్ మౌనంగా ఉండదని ఉత్తమ్ స్పష్టం చేశారు.

# సర్ పేదలు ఇబ్బందులు పడుతున్నారు

మొదటిపేజీ తరువాయి

ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తాను మొదటి నుంచీ సర్ ను వ్యతిరేకిస్తూనే ఉన్నానని ఒవైసీ స్పష్టం చేశారు. సర్ విషయంలో తీసుకున్న నిర్ణయం సరైనది కాదని తాము భావించినప్పటికీ, సుప్రీంకోర్టు దాన్ని సమర్థించిందని గుర్తుచేశారు. అయితే, ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయాలు మెజారిటీ ఓటింగ్ ఆధారంగా జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయాలు ఏ రకమైన మెజారిటీతో తీసుకున్నారో దేశానికి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు భిన్నాభిప్రాయాలు సమర్పించారని, మెజారిటీతో నిర్ణయాలు తీసుకోకపోతే వాటి చట్టబద్ధత ఏమవుతుందని అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. సర్ కారణంగా దేశంలోని నిరుపేదలు బయటకు చెప్పుకోలేని ఇక్కట్లు పడుతున్నారని అసదుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ ధృవీకరణ పత్రాలు, డాకుమెంట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్రమైన వ్యయప్రయాసలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ భారాన్ని పేదలు ఎలా మోయగలరని, సర్ ను ఎలా ఎదుర్కొంటారో అర్థం కావడం లేదని అన్నారు. తుది సర్ జాబితాలో పేర్లు రాని వారి పరిస్థితి ఏమిటో బీజేపీ ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు. జాబితాలో పేర్లు గల్లంతైన వారి పిల్లలు, కుమారులు, కుమార్తెలు, మనుమలు తమ పేర్లను ఎలా నమోదు చేసుకోవాలో వివరించాలన్నారు. ఒకవేళ తల్లిదండ్రులు, తాతామామల పేర్లు జాబితాలో లేకపోతే, వారు ఎవరితో తమ వంశపారంపర్య సంబంధాన్ని

సరిపోల్చుకోవాలని కేంద్రాన్ని ఒవైసీ నిలదీశారు.

# 'గేమ్ క్రాఫ్ట్'కు షాక్..

## రూ.442 కోట్ల ఆస్తుల్ని జప్తు చేసిన ఈడీ

మొదటిపేజీ తరువాయి

మనీలాండరింగ్ చట్టం కింద ఆస్తుల్ని అటాచ్ చేస్తున్నట్లు ఆదివారం ఈడీ నోటీసులు పంపింది. ఇప్పటి వరకు గేమ్ క్రాఫ్ట్ సంస్థకు చెందిన రూ.2,800 కోట్లకు పైగా విలువైన ఆస్తుల్ని ఈడీ జప్తు చేసింది.

దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలు.. ప్రారంభించిన అమిత్ షా

గేమ్ క్రాఫ్ట్, రమ్మీ టైమ్ టెక్నాలజీస్ సంస్థలు.. రమ్మీ కల్చర్, రమ్మీ ప్రైమ్, ప్లేషిప్ తదితర మొబైల్ యాప్‌లను అభివృద్ధి చేసి, వాటి ద్వారా ఆన్‌లైన్ రియల్ మనీ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు ఈడీ ఆరోపిస్తోంది. తద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ

PRGI - TGTEL/25/A0348
జాతీయ తెలుగు దినపత్రిక
Published by తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్
సందేశం టైమ్స్
నిజం దాగదు - వార ఆగదు
28-09-2026

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఆదర్శనీయం

సంగారెడ్డి, సెప్టెంబర్ 28: సందేశం టైమ్స్ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ టీ చంద్రశేఖర్

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ఫ్రూట్ రీసెర్చ్ స్టేషన్ (ఎఫ్ఆర్ఎస్) వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ విగ్రహానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని, అణగారిన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. బాపూజీ



చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవ మార్గాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ కూన వనిత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, వడ్డెర సంఘం అధ్యక్షుడు లింగయ్య, కౌన్సిలర్ నాని, జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు నక్క నాగరాజుగౌడ్, రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుగౌడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అశోక్ చారి, బీసీ సంఘం యువజన అధ్యక్షుడు గోరుగంటి రమేశ్ కుమార్, కల్లుగీత కార్మిక సంఘం నాయకుడు ప్రభుగౌడ్, వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు కుమ్మరి సాయిలు, సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు జావిద్ అలీ, పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొప్పెరి వెంకట హరిహరకిషన్, గౌరవ అధ్యక్షుడు గొంట్యాల పండరి, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క రాఘవులు, కోశాధికారి పోల పుండరీకం, కార్యదర్శి సోమ రమేష్, ఉపాధ్యక్షులు కొడపాక యాదగిరి, మునిపల్లి విశ్వనాథం, ముఖ్య సలహాదారు యాగ్ని మురళి, గందమల్లె రాజు, గుండు సత్యనారాయణ, తౌటి భగవాన్ దాస్ తదితర పద్మశాలి సంఘం నాయకులు, టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అమర్‌నాథ్, వసతి గృహ సంక్షేమాధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత..

సెప్టెంబర్ 28 సందేశం టైమ్స్ చౌటకూర్




చౌటాకుర్ గ్రామంలో ఇటీవల మరణించిన గంగోజిపేట మల్లేశం. వారి కుటుంబానికి గ్రామ సర్పంచ్ పార్కల రాం రెడ్డి గారు 10000 . పదివేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామ గౌడ్. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వర్కలా రమేష్. వార్డు మెంబర్లు జైపాల్ రెడ్డి. దప్పు అశోక్. నాయకులు రాజేశ్వర్ గౌడ్ కొన్యాల వీరేశం తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషనర్ (టీజీపీఎస్సీ) చైర్మన్ బుర్ర వెంకటేశం ఏడుపాయల వన దుర్గ భవాని మాత అమ్మవారిని ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు



మెదక్ సెప్టెంబర్ 28: సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి :
ఆలయకార్యనిర్వాహకులు, అర్చకులు వేదమంత్రాలతో అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. ఈసందర్భంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారిని దర్శన భాగ్యం కలగడం చాలా ఆనందంగా ఉందన్నారు. కోరినకోరికలు తీర్చే కొంగు బంగారంగా ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారు భక్తుల ప్రగాఢ విశ్వాసాన్ని చూ రగొంటున్నారని తెలిపారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీఆశయాలుఆదర్శనీయం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ సెప్టెంబర్ 28: సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి:

తెలంగాణ ఉద్యమ నేత స్వాతంత్ర్య సమర యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలనుకలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లోఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అనిఅన్నారు.సమాజంలోని అణగారిన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బాపూజీ చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవ మార్గాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్సూచించారు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు కలెక్టర్ కార్యలయంలో



డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్ కొండ లక్ష్మణ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొండ లక్ష్మణ్ బాపు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.కొండ లక్ష్మణ్ బాపు సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బి సి సంక్షేమ శాఖ అధికారులు, కుల సంఘాల నాయకులు, క్యాంప్ ఆఫీస్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ శెట్టి సురేష్ చింతకాని :
చింతకాని మండలం నాగులవంచ కు చెందిన యడమంచి భాస్కర్(45) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు.ఛ భాస్కర్ తన ద్విచక్ర వాహనంపై ఈనెల 18వ తేదీ పనిమీద మక్కపేట వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో.. నాగులవంచ పెట్రోల్ బంక్ సమీపంలో మూలమలుపు వద్ద వాహనం అదుపు తప్పి పడిపోయాడు. ఈ సంఘటనలో అతను తలకు తీవ్ర గాయం అయింది. ఆనాటి నుంచి ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. మృతుడి బంధువు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది.

# బ్యాంకింగ్ సేవలపై ప్రజల అసహనం

**: డిజిటల్ భారత్‌లో ఖాతాదారులపై బాదుడు తప్ప సేవలు శూన్యం, ఐటీ ఉద్యోగుల తరహాలో సెలవుల కోసం సమ్మెలా?**

సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక
తేదీ: 27 సెప్టెంబర్ 2026

ప్రపంచంలోనే అత్యధిక యూపీఐ (ఖూ×) లావాదేవీలతో డిజిటల్ చెల్లింపుల రంగంలో భారతదేశం నంబర్ వన్ స్థానంలో దూసుకుపోతున్న ప్రస్తుత తరుణంలో, సామాన్య ప్రజలు బ్యాంకులకు వెళ్లే అవసరం గణనీయంగా తగ్గినప్పటికీ బ్యాంకు ఉద్యోగుల పనితీరు, శాఖల సేవల తీరుపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. అత్యవసర సమయాల్లో డబ్బు డ్రా చేసుకునేందుకు లేదా డిపాజిట్ చేసేందుకు ఏటీఎంల వద్దకు వెళ్తే మెజారిటీ మెషీన్లు 'టెంపరరీ అవుట్ ఆఫ్ సర్వీస్' లేదా క్యాష్ లేదంటూ దర్శనమివ్వడం, పనివేళలు దాటిన తర్వాత క్యాష్ డిపాజిట్ మెషీన్ల ద్వారా నగదు జమ చేస్తే అదనపు ఛార్జీలు వడ్డించడం, ఖాతాల్లో కనీస నిల్వ లేదనే నెపంతో అడ్డగోలుగా మైనస్ బ్యాలెన్స్ చార్జీలు విధించడం పరిపాటిగా మారింది. దీనికితోడు అత్యవసర పనుల నిమిత్తం బ్యాంకులకు వచ్చే సామాన్య ఖాతాదారులను, వ్యాపారులను చెక్కుల క్లియరెన్స్ లేదా ఇతర లావాదేవీల పేరుతో గంటల తరబడి నిరీక్షింపజేస్తూ నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కొత్తగా బంగారం రుణాలు (గోల్డ్ లోన్లు), నిబంధనల తనిఖీల పేరిట సాధారణ ఖాతాలను ఉన్నపళంగా స్తంభింపజేయడం దారుణమని ప్రజలు మండిపడుతున్నారు. అన్ని వ్యవహారాలు ఆర్‌బీఐ మార్గదర్శకాల మేరకే జరుగుతున్నాయని చెప్పే ఉద్యోగులు, రోజువారీ విధుల నిర్వహణలో మాత్రం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. డిజిటల్ వ్యవస్థల పుణ్యమాని బ్రాంచీలలో కౌంటర్ల వద్ద రద్దీ గణనీయంగా తగ్గి బ్యాంకుల్లో పనిభారం లేక ఖాళీగా ఉంటున్నప్పటికీ, ఐటీ ఉద్యోగుల మాదిరిగా వారానికి నాలుగు రోజులే పని సరిపోతుందంటూ, శని-ఆదివారాలు సహా నెలలో ఎనిమిది రోజుల సెలవులు కావాలని డిమాండ్ చేస్తూ సమ్మె బాట పట్టడం ఏమాత్రం సమంజసం కాదని, సేవల మెరుగుదలపై దృష్టి పెట్టకుండా ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేసే ధోరణిని బ్యాంకింగ్ సంఘాలు మానుకోవాలని ఖాతాదారులు బాహాటంగానే డిమాండ్ చేస్తున్నారు.

# CMRF చెక్కును అందజేసిన గ్రామ సర్పంచ్ మల్లేశ్వరమ్మ



సందేశం టైమ్స్ అందోల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్.
మరవెల్లి గ్రామానికి చెందిన బేగరి శంకరయ్యకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కును గ్రామ సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరమ్మ చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారి ఆదేశాల మేరకు మంజూరైన ఈ చెక్కును లబ్ధిదారునికి అందజేసి, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్ పటేల్, రాజు పటేల్, ఎర్రారం బుమయ్య, జుట్టు చిన్నా, నర్సింలు, మేడికుందే అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపాలిటీలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

సెప్టెంబర్ 28 (సందేశం టైమ్స్ స్టేట్ కోఆర్డినేటర్ బి. సంగమేశ్వర్)

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కొండా బాపూజీ జయంతి ఘనంగా నిర్వహణ

కొండా బాపూజీ సేవలు, పోరాటాలు స్ఫూర్తిదాయకం: బీసీ నాయకులు

కొండా బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీసీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ



సంఘం రాష్ట్ర కార్యదర్శి శివ గౌడ్, మెదక్ జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు మల్లికార్జున గౌడ్, జిల్లా బీసీ సంఘం కార్యదర్శి బాయికాడి ఆంజనేయులు, తెలంగాణ ఉద్యమకారులు మన్నె శ్రీనివాస్, బీసీ జిల్లా నాయకులు బండ నాగరాజ్ యాదవ్, గడ్డం వెంకటేష్, మైనార్టీ నాయకులు మొహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కొండా బాపూజీ సామాజిక న్యాయం, బీసీల హక్కుల కోసం చేసిన పోరాటాలను కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

PRGI - TGTEL/25/A0348
జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
28-09-2026

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

## సేవలుచిరస్మరణీయంతెలంగాణ ఉద్యమంలో బాపూజీది చెరగని ముద్ర

## బాపూజీ జయంతి సందర్భంగా ఘన నివాళి

మెదక్ సెప్టెంబర్ 28: సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి:



మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని మెదక్ పోలీస్ కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి జిల్లా డీఎస్పీ ప్రసన్న కుమార్ పూలమాల వేస ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని అన్నారు.దేశ స్వాతంత్ర్యోద్యమంతో పాటు తెలంగాణ ప్రత్యేకరాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఆయనఅలుపెరగని పోరాటం చేసి తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారనిగుర్తుచేశారు.నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, స్వశక్తితో ఎదిగిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం, సామాజిక అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండి పోతుందని తెలిపారు. ఆయన సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు మహేష్, శైలందర్, ఎస్సై లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు..



సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ శెట్టి సురేష్:ఖమ్మం, 27-09-2026

నేడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ఉ మధిర నియోజకవర్గ దీ=ూ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు గారు తెలంగాణ ఉద్యమ తొలి దశ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతిని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ గారి సేవలను, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా..

సందేశం టైమ్స్

కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశసేవ, ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక ఉద్యమంతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాలపాటు అలుపెరగని పోరాటం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన ఇల్లు, ఆస్తులను సైతం ఉద్యమ కార్యకలాపాలకు వినియోగించి స్వరాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఆయన త్యాగం చిరస్మరణీయమన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ నిబద్ధత, త్యాగం,

# పరిఢవిల్లిన మెదక్ సంస్కృతి వైభోగం 16కళారూపాలతో ప్రపంచపర్యాటక దినోత్సవ ర్యాలీ ప్రపంచానికి అన్నం పెట్టింది మెతుకు సీమ






మెదక్ సెప్టెంబర్ 28: సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి: మెదక్ పర్యాటక కేంద్రాలను ప్రపంచానికి పరిచయం చేయాలి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లాలో ఆదివారం 4000 మంది తో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మెదక్ ఖిల్లా పై కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,మెదక్ మున్సిపల్ చైర్పర్సన్ రాధిక భూపతి రాజులు జెండా ఊపి ప్రారంభించారు.మెదక్ ఖిల్లా సందర్శనార్థం టికెట్ కౌంటర్ ను ప్రారంభించారు. మెదక్ ఖిల్లా నుంచి వెస్లీ కళాశాల వరకు భారీ ఎత్తున ర్యాలీ కొనసాగింది.ఈ ర్యాలీలో డప్పు, డోలు, తంబుర, చిందు, భాగవత, బోనాలు, బతుకమ్మ ,లంబడి గీతా కార్మికులు ,కరాటే , ఎన్సిసి విద్యార్థులు ,ఒగ్గు తదితర తదితర కళాకారులు వారి వేషధారణలో పాల్గొన్నారు. అనంతరం వెస్లీ కళాశాలలో పర్యాటక రంగ ఏవీ నీ వీక్షించారు .శాంతి సందేశానికి సూచికగా ఎంపీ,కలెక్టర్,అదనపు ఎస్పీ , మున్సిపల్ ఛైర్పర్సన్ తెల్లటి పావురాలను ఎగురవేసి, మెదక్ పర్యాటక రంగా అధికారిక వెబ్ సైట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.ప్రపంచానికి అన్నం పెట్టిన చరిత్ర మెతుకు సీమ మెదక్ అన్నారు. రాష్ట్రస్థాయిలో పర్యాటక రంగంలో మొదటి బహుమతి పొందిన కలెక్టర్ ప్రతిమా సింగ్ ను అభినందించారు. మోదీ నాయకత్వంలో భారతదేశంలో పర్యాటక రంగం చాలా అభివృద్ధి సాధించిందని ప్రపంచంలో ఉన్న 175 దేశాలు భారతదేశానికి పర్యాటక సంస్థలను సందర్శిస్తున్నారని అన్నారు. భారత్ టూరిజం లో చాలా ముందుకెళ్తుందని తెలిపారు. శని ఆదివారాల్లో పర్యాటక ప్రేమికుల దృశ్య ట్రాఫిక్ నియంత్రించాలని సూచించారు.మెదక్ జిల్లా ప్రకృతి కాపాడాలన్నారు. ప్రకృతి , టూరిస్ట్ ప్రదేశాల్లో ప్లాస్టిక్ నిషేధించాలని సూచించారు. ప్లాస్టిక్ బదులుగా స్టీల్వస్తువులను ఉపయోగించాలన్నారు. జిల్లా యంత్రాంగం పర్యాటక అభివృద్ధి కోసం జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో మెదక్ జిల్లా వెనకబడిందన్నారు. కలెక్టర్ ప్రతిమా సింగ్ వచ్చిన తర్వాత మెదక్ అభివృద్ధికి కొత్త ఊపొచ్చిందని ప్రశంసించారు.ఆదిలాబాద్, ములుగు జిల్లాలకు పోటీగా మెదక్ టూరిజం అభివృద్ధి చెందుతోందనితెలిపారు.పోచారం అభయారణ్యం, నర్సాపూర్ అర్బన్ పార్క్ ఏడుపాయల వనదుర్గ, మెదక్ చర్చి తదితర ప్రాంతాల మరింత అభివృద్ధి చేయాలన్నారు. మెదక్ జిల్లాను ప్రత్యేక టూరిజం సర్క్యూట్గా అభివృద్ధి చేసేందుకు కలెక్టర్ కృషి చేస్తుందన్నారు. నర్సాపూర్ అడవుల అందాలను సినీ పరిశ్రమ కూడా గుర్తించిందన్నారు.పర్యాటక అభివృద్ధితో హోటళ్లు, టూరిస్ట్ గైడ్లు,ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ప్రపంచ చిత్రపటం లో టూరిజం ర్యాంకింగ్ విషయంలో భారతదేశం 69వ స్థానంలో ఉండేదని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాకటూరిజం విషయంలో. 69 నుంచి 39 వ స్థానానికి ఎదిగిందన్నారు. ప్రపంచ పర్యాటక పటంలో ,ారత్థానం మెరుగుపడుతోందనీ వివరించారు. మెదక్పర్యాటకప్రాంతాలను సందర్శించేలా దేశవ్యాప్తంగా ప్రచారం చేయాలని యువతకు పిలునిచ్చారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్థానిక భాష నేర్చుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మన ప్రాంతంలో పుట్టిన మనమే మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. కలెక్టర్ కలలు కంటున్న టూరిజం సర్క్యూట్ను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.మన ఊరు.మన ప్రాంతం మనమే రక్షించుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాటడుతూ. మెదక్ జిల్లాలో చాలా చారిత్రక వారసత్వ , సాంస్కృతిక సంపద, కలిగి ఉందని దానిని భావితరాల కు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు. పర్యాటక సర్క్యూట్ గా చేసేందుకు 14 ప్రదేశాలను గుర్తించామన్నారు. మెదక్ జిల్లా పర్యాటక ప్రదేశాలను ప్రపంచ స్థాయి గుర్తింపు తేవడమే ముఖ్యఉద్దేశమని తెలిపారు. జిల్లాలోటూరిజం అభివృద్ధి చెందితే స్థానిక ప్రజలకే ఉద్యోగ ఉపాధి మార్గాలు లభిస్తాయని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పి విక్రమ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లా చారిత్రక ప్రదేశాలను, వారసత్వ సంపదను భవిష్యత్తరాల కోసం కాపాడుకోవాలన్నారు. మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో అనేక వారసత్వ సంపదను కలిగి ఉండడం జిల్లా ప్రజల అదృష్టం అన్నారు. వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చి మెదక్ ను సందర్శించేలా ప్రజల సహకరించాలన్నారు. ఈ సందర్భంగా పర్యాటక రంగంపై చదివిన కవిత ప్రత్యేక ఆకర్షణగానిలిచింది. అనంతరం పర్యాటక దినోత్సవం సందర్భంగా వివిద పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మేమంటోలు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, జెడ్పి సీఈవో, జిల్లా టూరిజం అధికారి ఎల్లయ్య, మెదక్ ఆర్డీవో రమాదేవి , డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, స్పోర్ట్స్ ఆఫీసర్ రమేష్, మెదక్ మున్సిపల్ కమిషనర్ నవీన్, మెదక్ తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కళాకారుడు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పర్యాటక వసతుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాలకు కొత్త శోభ... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**రూ. 7.90 కోట్లతో పర్యాటక వసతుల కల్పన పనులకు శంకుస్థాపన**

**గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు**

**గ్రామాల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తయ్యేలా ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించాలి**

**సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**మహిళల ఆర్థిక బలోపేతానికి వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం**

**చింతకాని మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం**

సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ శెట్టి సురేష్:చింతకాని :

పర్యాటక వసతుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాలకు కొత్త శోభ తీసుకురావడంతో పాటు స్థానికంగా ఉపాధి, ఆర్థిక అవకాశాలు పెరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్లతో కలిసి డిప్యూటీ సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. చింతకాని మండల కేంద్రంలోని చెరువు వద్ద రూ.7 కోట్ల 90 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పర్యాటక వసతుల కల్పన పనులకు, పందిళ్లపల్లి నుండి అనంతసాగర్ మీదుగా చింతకాని జడ్పీ రోడ్డు వరకు రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, జగన్నాథపురంలో ఖమ్మం--బోనకల్ ఆర్అండ్బీ రోడ్డు నుండి న్యూ మార్కెట్ మీదుగా మత్కేపల్లి-- పందిళ్లపల్లి వరకు రూ. 4 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పంచాయతీరాజ్ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, చింతకాని పరిధిలోని నరసింహాపురం ఎస్సీ కాలనీలో రూ.18 లక్షలతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, నాగులవంచ గ్రామంలో నాగులవంచ నుండి రైల్వే కాలనీ ఆర్ అండ్ బీ రోడ్డు అండర్పాస్ వరకు రూ. 5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో మౌళిక వసతులను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా గత 34 నెలలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామనితెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తయ్యేలా ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, ప్రస్తుతం మార్కెట్లో కిలో రూ.60 పైగా విలువైన సన్న బియ్యాన్ని రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా రేషన్ దుకాణాల ద్వారా సన్న



బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ. 5 లక్షలు జమ చేస్తున్నామని తెలిపారు.మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండవ విడతలో మరో రెండున్నర లక్షల ఇండ్ల మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీ లేని రుణాలను ప్రవేశపెట్టామన్నారు.ప్రతి సంవత్సరం మహిళలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి బస్సులు, సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

PRGI - TGTEL/25/A0348
జాతీయ తెలుగు దినపత్రిక
Published by తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్
సందేశం టైమ్స్
నిజం దాగదు - వార ఆగదు
28-09-2026

# తెలంగాణ సమాజానికి కొండ లక్ష్మణ్ బాపూజీ ఆదర్శం.. తెలంగాణ జాతిపితగా చిరస్మరణీయం..

**తెలంగాణ కోసం పదవినే త్యాగం చేసిన మహనీయుడు కొండ లక్ష్మణ్ బాపూజీ**

**బాపూజీ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి: ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు**




సెప్టెంబర్ 28 (సందేశం టైమ్స్ స్టేట్ కోఆర్డినేటర్ బి.సంగమేశ్వర్)

తెలంగాణ సమాజానికి కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఖీ=వా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. పదవుల కోసం రాజకీయాలు చేయకుండా.. తెలంగాణ కోసం పదవినే త్యాగం చేసిన గొప్ప నాయకుడు బాపూజీ అని పేర్కొన్నారు. 1952లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికై రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన కొండ లక్ష్మణ్ బాపూజీ.. అనంతరం శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా ప్రజలకు సేవలందించారని తెలిపారు. 1967లో భువనగిరి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని, 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు మద్దతుగా మంత్రి పదవికి రాజీనామా చేసి తన త్యాగాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. అధికారం, పదవుల కంటే తెలంగాణ ప్రజల ఆకాంక్షలే ముఖ్యమని తన ఆచరణ ద్వారా నిరూపించిన బాపూజీ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాటం కొనసాగించారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు అన్నారు. ఆయన త్యాగం, పోరాట స్ఫూర్తి, ప్రజాసేవా భావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. తెలంగాణ సమాజానికి బాపూజీ ఒక స్ఫూర్తి ప్రదాత అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి జగదీశ్వర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొని కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళు లర్పించారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా..

సందేశం టైమ్స్



కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశసేవ, ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక ఉద్యమంతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాలపాటు అలుపెరగని పోరాటం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన ఇల్లు, ఆస్తులను సైతం ఉద్యమ కార్యకలాపాలకు వినియోగించి స్వరాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఆయన త్యాగం చిరస్మరణీయమన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ నిబద్ధత, త్యాగం, ప్రజాసేవ పట్ల అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎస్పీ తెలిపారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని యువత సమాజానికి ఉపయోగపడే మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీపీఓ సిబ్బంది, వివిధ పోలీస్ విభాగాల సిబ్బంది, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పండుగల నిర్వహణలో అధికారుల భాగస్వామ్యంపై సామాజిక మాధ్యమాల్లో భిన్నాభిప్రాయాలు

**లౌకిక స్ఫూర్తి, నిబంధనలపై విస్తృత చర్చ**

సందేశం టైమ్స్ (జాతీయ తెలుగు దినపత్రిక) తేది: 27 సెప్టెంబర్, 2026

దేశవ్యాప్తంగా గణేష్ నిమజ్జన ఉత్సవాల్లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు కొన్ని ప్రాంతాల్లో పోలీసు, ఐపీఎస్ అధికారులు స్థానిక సంప్రదాయాల్లో భాగంగా పూజలు, ఉత్సవాల్లో ప్రత్యక్షంగా పాల్గొనడంపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర స్థాయి చర్చ మొదలైంది. ఒక వర్గం నెటిజన్లు గణేష్ ఉత్సవాల్లో అధికారులు ఇలా పాల్గొనడాన్ని ప్రశ్నిస్తూ వీడియోలు, పోస్టులు పెడుతుండగా, మరోవైపు పలువురు దీనిని తీవ్రంగా ఖండిస్తూ ఇది పక్షపాత వైఖరి అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో రంజాన్ ఇఫ్తార్ విందుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు టోపీలు ధరించి పాల్గొన్నప్పుడు లేదా క్రిస్మస్ వంటి ఇతర మతపరమైన వేడుకల్లో హాజరైనప్పుడు రాని అభ్యంతరాలు, కేవలం మెజారిటీ వర్గానికి చెందిన వినాయక చవితి వేడుకల సమయంలోనే ఎందుకు తెరపైకి తెస్తున్నారంటూ పలువురు నెటిజన్లు నిలదీస్తున్నారు. భారతదేశం వంటి భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో శాంతిభద్రతల పర్యవేక్షణతో పాటు ప్రజలతో మమేకమై సామరస్యాన్ని పెంపొందించేందుకు అన్ని వర్గాల పండుగల్లో అధికారులు భాగస్వామ్యం కావడం సహజమేనని, అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు రాజ్యాంగబద్ధమైన లౌకిక స్ఫూర్తితో అన్ని మతాలను సమానంగా గౌరవిస్తున్నప్పటికీ, సామాజిక మాధ్యమాల్లో అనవసర వివాదాలు సృష్టించే వారిపై నిఘా ఉంచాలని, మత సామరస్యానికి భంగం కలగకుండా సంయమనం పాటించాలని ప్రజాస్వామికవాదులు అభిప్రాయపడుతున్నారు.




కోస మెరుపు ఏందంటే కొన్ని మీడియా ఛానల్స్ కూడా మైనార్టీలను బుజ్జగించి చర్యగా వీడియోలు చేయడము గానార్థం...

## స్వచ్ఛతే సంకల్పం పరిశుభ్రతే లక్ష్యం సర్పంచ్ జైపాల్ నాయక్

సందేశం టైమ్స్

చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం గ్రామంలో గల గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో స్వచ్ఛతహి సేవ శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు విద్యార్థులు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ జైపాల్ నాయక్ అన్నారు గౌ "డాక్టర్ సుధాకర్ నాయక్ సార్ ×=వా ఆదాయపన్ను శాఖ కమిషనర్ గారి ఆదేశానుసారం బొమ్మరెడ్డిగూడెం 17 వ వారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్,మాజీ కౌన్సిలర్ మోహన్ లాల్,జీవవైవిద్య పరిరక్షణ కమిటీ మెంబర్ మూడ్ శివజి, సంతోష్,దీక్ష మహారాజ్ లు సురేందర్,జాదావత్ శివాజీ,బాబులల్ సురేష్,చందు,రమేష్, అవినాష్ గౌతమ్,నేనావత్ సతీష్,జాదావత్ ప్రభు,మూడ్ పాండు, పీఈటి సోనేష్, విద్యార్థులు పాల్గొన్నారు

## సైబరాబాద్ లో వీకెండ్‌స్పెషల్ డ్రంక్ ఉ డ్రైవ్..97 మందిపై కేసులు

సందేశం టైమ్స్



సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్=ూణజూ అడ్మి న్, జి నర్సటందర ఈ డ్రైవ్‌లో భాగంగా 97 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 76 ద్విచక్ర వాహనదారులు,05 ఆటోలు,15 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే – 79 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, –12 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, –06 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (21.09.2026 శీ 26.09.2026) లో 89 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. 03 మందికి జరిమానా, జైలు శిక్ష, 01 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,85 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# పాటే ఆయుధంగా.. గళమే గుర్తింపుగా మద్నూర్ యువ గాయని గల్కట్వార్..

**-సంధ్యారాణి ప్రస్థానం.. నేటి యువతకు స్ఫూర్తిదాయకం**

సందేశం టైమ్స్

మారుమూల ప్రాంతానికి చెందిన నిరుపేద కుటుంబం నుంచి వచ్చి తన గళంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది మద్నూర్ యువ గాయని గల్కట్వార్ సంధ్యారాణి. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ చదువును కొనసాగిస్తూనే జానపద కళను తన అభిరుచిగా మలుచుకుని ముందుకు సాగుతోంది. మద్నూర్ మండల కేంద్రానికి చెందిన సంధ్యారాణి తండ్రి సాయిలు ఆటో డ్రైవర్ కాగా, తల్లి సవిత వ్యవసాయ కూలీ. బిచ్కుందలో 2021లో బీఈడీ, 2024లో కామారెడ్డి ప్రభుత్వ కళాశాలలో ఎమ్మెస్సీ పూర్తి చేసిన ఆమె ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగం కోసం సన్నద్ధమవుతూనే పాటల రంగంలో తనదైన ముద్ర వేస్తోంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరా మహిళా శక్తి' పథకంపై రూపొందించిన చైతన్య గీతాన్ని ఆలపించి అధికారులు, మహిళా సంఘాల నుంచి ప్రశంసలు అందుకుంది. మహిళా సాధికారతను ప్రతిబింబించేలా సాగిన ఈ



పాట శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది. గతంలో 'మోగిన నగారాఓటరు చైతన్య గీతాలు' కార్యక్రమం ద్వారా ఓటు ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించింది. తెలంగాణ రచయితల వేదిక, ప్రజా గాయకుడు గద్దర్ రెండో వార్షికోత్సవ మహాసభల్లో పాటలు పాడి విమలక్క చేతుల మీదుగా సత్కారం పొందింది. అలాగే 'రేలా రే రేలా' కార్యక్రమంలో 'బండెనుక బండి కట్టి' పాటతో ప్రేక్షకులను అలరించింది. సంధ్యారాణి ప్రతిభను గుర్తించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ, కలెక్టర్, సీపీ సాయి చైతన్య, తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ గడుగు గంగాధర్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, సాంస్కృతిక కళాకారుడు అష్టా గంగాధర్ తదితరులు ఆమెను అభినందించారు. పేదరికం ప్రతిభకు అడ్డంకి కాదని నిరూపిస్తూ, జానపద కళను కాపాడుతూ ముందుకు సాగుతున్న సంధ్యారాణి నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
28-09-2026

# రహదారి అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

-

**- అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంలో చొరవ చూపిన ఎంపీ ఈటెల రాజేందర్ కు కృతజ్ఞతలు.**

**- ఎల్లంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రజిత దేవేందర్ రెడ్డి**



సందేశం టైమ్స్

మేడ్చల్ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి మరో ముందడుగు పడిందని ఎల్లంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రజిత దేవేందర్ రెడ్డి తెలిపారు.ఎంపీ ఈటల రాజేందర్ చొరవతో హెచ్ఎండీఏ ద్వారా వివిధ రహదారి అభివృద్ధి పనులకు మొత్తం రూ.5.20 కోట్ల నిధులు మంజూరయ్యాయని వారు వెల్లడించారు.ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని బండమాదారం గ్రామం మీదుగా జిల్లా పరిధిలోని ఉన్నత పాఠశాల శ్రీరంగవరం వరకు బీటీ రోడ్డు విస్తరణ,పటిష్టత పనులకు రూ.3 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు.అదేవిధంగా దేవరయాంజాల్ పరిధిలో మందాయిపల్లి రోడ్డు నుంచి ఓఆర్ఆర్ ఎగ్జిట్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.20 కోట్ల నిధులు మంజూరైనట్లు వారు పేర్కొన్నారు.ఈ నిధులతో రహదారుల అభివృద్ధి పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంలో చొరవ చూపిన ఎంపీ ఈటల రాజేందర్‌కు మేకల రజిత దేవెందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# చేగుంట మండల కమిటీ ఎమ్మార్పీఎస్ మహిళా కమిటీ ఎన్నిక





సందేశం టైమ్స్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం నాడు చేగుంట మండల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల మహిళా విభాగం మండల కమిటీ ఎన్నుకోవడం జరిగిందని జిల్లా మహిళా విభాగం నాయకురాలు పల్లెపాటి మాధవి మాదిగ తెలిపారు.మండల అధ్యక్షురాలిగా ఎర్ర రాణి అలాగే కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం లో భాగంగా వచ్చేనెల అక్టోబర్ రెండవ తారీఖున మద్యపాన నిషేధం పై జరగబోయే భారీ నిరసన ర్యాలీ ప్రదర్శన మెదక్ జిల్లా కలెక్టరేట్లో ఉండబోతుందని అలాగే అక్టోబర్ ఆరవ తారీఖున మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభ అలాగే అక్టోబర్ ఏడవ తారీఖున జాతీయ మహాసభ అమరావతిలో నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం భవిష్యత్ కార్యాచరణ లో భాగంగా పిలుపునిస్తూ నూతన కమిటీ వేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేగుంట మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కుకునూరు బాబు,మెదక్ జిల్లా మహిళా విభాగం జిల్లా నాయకురాలు మాధవి పల్లెపాటి మాదిగ,నూతన మహిళా మండల అధ్యక్షురాలు ఎర్ర రాణి,దయ్యాల సుజాత,అధికార ప్రతినిధి పండ్ల బుచ్చమ్మ, ప్రధాన కార్యదర్శి పండ్ల నీలమ్మ,ఉపాధ్యక్షురాలు దయ్యాల మనెమ్మ సహాయ అధ్యక్షురాలు నీరుడి నల్ల పోచమ్మ సహాయ అధ్యక్షురాలు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**- కాలినడకన, ఆటోలో తిరుగుతూ ఊరేగింపులను పర్యవేక్షించిన జగ్గారెడ్డి**

**- సాయంత్రం 4 గంటలకు మొదలుకుని తెల్లవారుజామున 6 గంటల వరకు స్వయంగా నిమజ్జన వేడుకలను పర్యవేక్షించిన జగ్గారెడ్డి**

**- సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల పక్షాన రూ 21 లక్షలకు చైతన్య యువజన సంఘం లడ్డూ ను వేలం లో దక్కించుకున్న జగ్గారెడ్డి**





సందేశం టైమ్స్

సంగారెడ్డి పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వినాయక విగ్రహాల ఊరేగింపులను జగ్గారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు.ఊరేగింపు మార్గాల్లో కాలినడకన, ఆటోలో తిరుగుతూ పరిస్థితులను పరిశీలించిన జగ్గారెడ్డి.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా తనదైన శైలిలో చర్యలు చేపట్టారు. పోలీసు, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జన ప్రక్రియ సజావుగా జరిగేలా పర్యవేక్షించారు.నిమజ్జనోత్సవాల్లో జగ్గారెడ్డి తన భార్య నిర్మల, కుమార్తె జయ చైతన్య రెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డితో పాటు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. భక్తులతో మమేకమవుతూ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.శుక్రవారం రాత్రి నుంచి ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమాలను శనివారం తెల్లవారుజామున 6 గంటల వరకు కింది బజార్ చెరువు వద్ద జగ్గారెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వినాయక విగ్రహాలు వరుసగా నిమజ్జనం అయ్యేలా అధికారులు, నిర్వాహకులతో సమన్వయం చేశారు.

**రూ.21 లక్షలకు లడ్డూ వేలం**

సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల పక్షాన చైతన్య యువజన సంఘం నిర్వహించిన లడ్డూ వేలంలో జగ్గారెడ్డి పాల్గొని రూ.21 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. నియోజకవర్గ ప్రజల తరఫున ఈ లడ్డూను వేలంలో పొందినట్లు ఆయన తెలిపారు.నిమజ్జన వేడుకల్లో ప్రముఖ గాయకుడు జంగి రెడ్డి ఆలపించిన భజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు, బ్యాండ్ ట్రూప్స్ ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పట్టణంలోని ప్రధాన వీధుల్లో భక్తుల సందడి నెలకొనగా, ఉత్సవ వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి.

# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి

**- ఆర్మూర్ చేనేత సహకార సంఘం చైర్మన్ చెన్న రవికుమార్**

సందేశం టైమ్స్

ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి పురస్కరించుకొని అధికారికంగా హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ,కార్మికశాఖ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారుడు,వి హనుమంతరావు,మైనింగ్ శాఖ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, వీవర్స్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు వెంకటరమణ, వీవర్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ జక్కని అనిత, పద్మశాలి కార్పోరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్ ముఖ్య అతిథులుగా మరియు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వివిధ సొసైటీ చైర్మన్లు కార్యక్రమానికి వచ్చారు. వక్తలు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను కొనియాడుతూ ఆయన స్వాతంత్ర సమరయోధుడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తొలి మలి ఉద్యమాలలో పాల్గొన్నారు. సహకార సంఘాల నిర్మాణ కర్త అని కొనియాడారు. ఆయన చివరి క్షణాలవరకు ఉద్యమాలలో పాల్గొని సమాజ సేవకు అంకిత మయ్యారు. బాపూజీ ని తెలంగాణ జాతిపితాగా అధికారకంగా ప్రకటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.అదేవిధంగా రవీంద్రభారతిలో తన జీవిత చరిత్రను ఒక మినీ ఫిలిం 20 నిమిషాలు వీడియోను చూపించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన



సహకార సంఘాల చైర్మన్లను ఘనంగా చేనేత వస్త్రాలతో సన్మానించారు. చైర్మన్ల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొస్తామని తెలిపారు. అందులో భాగంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ని ఆర్మూర్ చేనేత సహకార సంఘం చైర్మన్ చెన్నా రవికుమార్, దోమకొండ సహకార సంఘం చైర్మన్ బత్తిని సిద్ధరాములు మరియు బీబీపేట్ సహకార సంఘం చైర్మన్ అల్వాల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.

# ఆర్మూర్ లో కిడ్స్ వరల్డ్ బట్టల షాప్ ఓపెనింగ్ గందరగోళం

**- రూ.9లకే డ్రెస్ ఆఫర్..**

**ఎగబడిన జనం తోపులాట**

సందేశం టైమ్స్

ఆర్మూర్ పట్టణం లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన “కిడ్స్ వరల్డ్” పిల్లల బట్టల షాప్ ప్రారంభోత్సవం తీవ్ర కలకలానికి దారి తీసింది. విజయ పబ్లిక్ స్కూల్ పక్కన నూతనంగా ప్రారంభమైన ఈ షాప్‌లో రూ. 9, రూ. 39, రూ. 69, మరియు రూ. 89లకే పిల్లల దుస్తులు లభిస్తాయని నిర్వాహకులు సోషల్ మీడియా (ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్) వేదికగా విస్తృత ప్రచారం చేశారు.ఈ ప్రకటనలు చూసి ఆర్మూర్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది సంఖ్యలో జనాలు, ముఖ్యంగా మహిళలు ఒక్కసారిగా షాప్ వద్దకు



చేరుకున్నారు. ఒక్కసారిగా జనం ఉప్పెనలా రావడంతో షాపు పరిసర ప్రాంతాల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. షాపులోకి చొచ్చుకెళ్లే క్రమంలో తోపులాట జరిగింది.ఈ క్రమంలో తీవ్ర ఆగమాగం నెలకొనడంతో పరిస్థితి అదుపు తప్పింది. ఇదే అదునుగా భావించిన కొందరు మహిళలు, ఆకతాయిలు షాప్‌లోని బట్టలను పట్టుకుని బయటకు పారిపోవడంతో ఆందోళనకర వాతావరణం ఏర్పడింది. పరిస్థితి చెయ్యి దాటి పోతుండటంతో సమాచారం అందుకున్న ఆర్మూర్ సీఐ సత్యనారాయణ గౌడ్ తన పోలీసు బలగాలతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జనాన్ని అదుపు చేస్తూ వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా, ముందస్తు జాగ్రత్తగా పోలీసులు సదరు కిడ్స్ వరల్డ్ షాప్‌ను వెంటనే మూసివేయించారు. ఎటువంటి ముందస్తు అనుమతులు, సరైన భద్రతా చర్యలు లేకుండా భారీ ఆఫర్లతో జనాలను సమీకరించి ట్రాఫిక్, ఆందోళనకు కారణమైన షాపు నిర్వాహకులపై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేసి షాప్ ని క్లోజ్ చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

సందేశం టైమ్స్

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా స్థాయిలో ప్రతి సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సన్మానిస్తూ ఉంది.అందులో భాగంగా ఆత్మకూరు మండలం నుండి కే.దేవేందర్ స్ .ఏ సోషల్ జడ్పిహెచ్ఎస్ పెద్దాపూర్ మరియు జి .ఉషారాణి ఎస్ జి టి పీస్ పెద్దాపూర్ మరియు కే.అపర్ణ ఎస్ జి టి పీస్ కామారంని ఆత్మకూరు మండలం నుండి ఎంపిక చేయడం జరిగింది వీరికి మండల శాఖ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాము.



# పంచాయతీ భవనం పై తీవ్ర అభ్యంతరం

సందేశం టైమ్స్
దమ్మపేట మండలం జగ్గారం పంచాయతీ పాలకవర్గం వార్డు సభ్యుల ప్రకటన మా జగ్గారం పంచాయతీ నందు కొత్త పంచాయతీ భవనం నిర్మాణం గురించి మాకు తెలియకుండా గ్రామ సభ పెట్టకుండా, పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేయకుండ, తీర్మానం చేయకుండ సర్పంచ్ గారు మరియు సెక్రటరీ గారు ఏకపక్ష నిర్ణయంలతో వారికి అనుకూలమైన స్థలంలో అనగా గుట్టమీద నిర్మాణం చేయుటకు ప్రతిపాదిస్తున్నారు పాలకవర్గ సభ్యులమైన మేము చెప్పినా నిలుపుదల చేయటం లేదు,గ్రామంలో రోడ్డు పరిధిలో ఉచితంగా స్థలం ఇవ్వటానికి నాలుగు రైతులు ముందుకు వస్తున్నారు అయినా స్థానిక సర్పంచ్ మరియు సెక్రటరీ తీరు మారడం లేదు వారు సూచిస్తున్న స్థలం గతంలో " పల్లె ప్రకృతి వనం" పేరుతో చెట్లు పెంచి ఉన్నారు వీటిని ధ్వంసం చేసి నష్టపరిచినారు. పల్లె ప్రకృతి వనం కోసం బోరు మోటారు ఏర్పాటు చేసి ప్రజల సొమ్మును అభివృద్ధి పేరుతో గతంలో సుమారు 15 లక్షల పైగా ఖర్చు చేసినట్లు చెబుతున్నారు మా పంచాయతీ చివరన పైగా గుట్టమీద జనావాసాలు లేని ప్రాంతంలో వృద్ధులు వికలాంగులు వెళ్లడానికి అనుకూలంగా లేని ప్రదేశంలో పంచాయతీ భవనం నిర్మించడానికి వారు ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి



పరిస్థితులలో కొత్త పంచాయతీ భావననిర్మాణాన్నీ మరొక చోట ఏర్పాటు చేయాలని అది రోడ్డుకి దగ్గరలో ప్రజలకు అనుకూలంగా ఉండే ప్రదేశంలో నిర్మిస్తే బాగుంటుందని మేము కోరుకుంటున్నాము లేనిపక్షంలో వార్డు సభ్యులమైన మేము రాజీనామా చేయుటకు కూడా సిద్ధంగా ఉన్నట్లు పత్రిక, మీడియా ముఖంగా తెలియజేస్తున్నాము ప్రజలకి సమస్యలను తీర్చుటకు సర్పంచ్ మరియు సెక్రటరీ పనిచేయాలి కానీ వారి స్వార్థపూరిత రాజకీయాలకు మేము వ్యతిరేకం అని మేము ఈ విషయాన్ని ఖండిస్తున్నాం మేము అవసరమైతే ఎంపీడీవో గారికి కలెక్టర్ గారికి ఐటిడిఏ పిఓ గారికి జిల్లా పంచాయతీ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి నూతన పంచాయితీ భావన నిర్మాణాన్ని ప్రజలకు అనువైన స్థలంలో అందరి ఆమోదయోగ్యమైన స్థలంలో నిర్మాణం చేయాలని మేము కోరుచున్నాము. మా ప్రకటన చూసి సంబంధించిన శాఖ అధికారులు తెలుసుకొని మా ప్రజా సమస్యకు పరిష్కారం



దమ్మపేట
తేది: 27/09/2026
దమ్మపేట మండలం జగ్గారం పంచాయతీ పాలకవర్గం వార్డు సభ్యుల ప్రకటన
ఇట్లు,
జగ్గారం పాలకవర్గ వార్డు సభ్యులు
1. Katta Ashok 8897230889
2. S.Vasantharao 8499993426
3. S. వెంకటమ్మ 7959149205
4. K.Durga 8309793455
5. K.Bhagyalaxmi 7729881018
6. K.Mahesh 8639498086

చూపాలని మీడియా మరియు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాం.

ఇట్లు

**జగ్గారం పాలకవర్గ వార్డు సభ్యులం**

**కట్టం అశోక్ 9వార్డు సభ్యులు సోయం**

**వసంతరావు 7 వార్డు సభ్యులు కారం**

**మహేష్ 6వ వార్డు సభ్యులు సోయం**

**వెంకటమ్మ 5వ వార్డు సభ్యులు**

**కురుసం దుర్గ 3వ వార్డు సభ్యులు కారం**

**భాగ్యలక్ష్మి10 వ వార్డు సభ్యులు**

# వెల్గటూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో

– తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొండ లక్ష్మణ్ ' బాపూజీ ' జయంతి వేడుకలు



సందేశం టైమ్స్
తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు పురస్కరించుకొని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఉంటూ చేనేత కార్మికుల హక్కుల కోసం,సహకార సంఘాల ఏర్పాటుకు ఆయన చేసిన విశేష కృషిని ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు బండారి గంగాధర్, యూత్ అధ్యక్షులు గాడిపెల్లి మహేష్, పెద్దూరి భరత్ కుమార్,వేముల శేఖర్,నక్క సురేష్,వెలగందుల సంతోష్, కర్నాల నాగరాజు, గాదాసు రాజేందర్, గాడిపెల్లి సురేష్, గాలి పెల్లి సాయిరాం, సిరిపురం తిరుపతి, దావనపల్లి రాజయ్య, నక్క మహేష్,గాడి పెల్లి లక్ష్మీనారాయణ, పెద్దూరి నారాయణ, కటకం సాయి సాయి, గాడిపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్మూర్ లో స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు

సందేశం టైమ్స్
ఆర్మూర్ పట్టణం లో ని చేనేత కాలనీ, కొండ లక్ష్మణ్ బాపూజీ చౌరస్తాలో స్వర్గీయ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి-రఘు,డి.ఈ ల ఆధ్వర్యంలో ప్రభుత్వపరంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ లో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా,విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి-రఘు, డి.ఈ లు మాట్లాడుతూ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111 వ జన్మదినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్న సందర్భంగా ఆర్మూర్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రముఖ స్వతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి దశ,మలిదశ ఉద్యమాల పోరాటానికి స్ఫూర్తి ప్రదాత, నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాట యోధుడు, జాతీయ ఉద్యమ నాయకుడు,నిబద్ధత కలిగిన తెలంగాణ పోరాట యోధుడు,ఉద్యమానికి తన స్వంత జలదృశ్యాన్ని పార్టీ కార్యాలయానికి ఇచ్చి సర్వస్వం త్యాగం చేసిన త్యాగమూర్తి, చేనేత కార్మికుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై క్యాబినెట్ మంత్రిగా పనిచేసి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలిసారి రాజీనామా చేసిన క్యాబినెట్ మంత్రి,బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమించిన మహోన్నత వ్యక్తిత్వం గల నాయకుడు,డిప్యూటీ స్పీకర్ గా పనిచేసి ముఖ్యమంత్రి పదవి తృటిలో చేజారిపోయిన మహాయోధుడు, 97 ఏళ్ల వయసులో ఎముకలు కొరికే చలిలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కొరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేసిన యోధుడు. తెలంగాణ జాతిపిత కొండ లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను పార్టీ పుస్తకాల్లో చేర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ప్రతీ జిల్లా కేంద్రంలో తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువెత్తు కాంస్య విగ్రహాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర రాజధాని అవుటర్ రింగ్ రోడ్డు పరిధిలో తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ విజ్ఞాన కేంద్రానికి 10 ఎకరాల భూమి ఇస్తూ, ఐదు కోట్ల నిధులు కేటాయించాలన్నారు. తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న పురస్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్





బండారి శాల ప్రసాద్,స్థానిక కౌన్సిలర్ జగన్నాథ్ నాగేంద్ర, ప్రముఖ సీనియర్ నాయకులు గోనె దామోదర్, గుడ్డేటి రమేష్, ఈ. ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఈరవత్రి రాజశేఖర్,బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిల్క కిష్టయ్య, 8వ తర్పల అధ్యక్షులు హరికృష్ణ,అనంతరావు,చిట్ల యగ్నేష్,రుద్ర రాజేశ్వర్, ఆడెపు ప్రభాకర్, కురికెల్లి ఆత్మ చరణ్,సదుమస్తుల గణపతి, బండి రాజు,పట్టణ మాజీ అధ్యక్షులు అంబల్ల శ్రీనివాస్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కొరకు చేసిన సేవలను కొనియాడారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

– ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం బాపూజీ పోరాటం చిరస్మరణీయం




సందేశం టైమ్స్
స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా హనుమకొండలో ఘన నివాళులు అర్పించారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజా నాయకుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా బాపూజీ ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషి, త్యాగం, నిబద్ధత భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధన కోసం ఆయన సాగించిన పోరాటాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాపూజీ చూపిన ప్రజాసేవా మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు.

ఆయన సేవలు, ఉద్యమ స్ఫూర్తి, ప్రజల పట్ల అంకితభావం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని పుష్పాంజలి ఘటించారు.

# ప్రజలందరి సంపూర్ణ ఆరోగ్యమే తుమ్మల ధ్యేయం......

సందేశం టైమ్స్
ఖమ్మం నగరంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. సూచన మేరకు 17,27,28,29,31,33,34,35,47,48, మరియు 46 డివిజన్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి అందించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం మౌలిక వసతులతో పాటు ప్రజలందరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే తుమ్మల ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా , ఖమ్మం కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి , ఖమ్మం నియోజకవర్గం "బూ" బ్లాక్ అధ్యక్షులు త్రీ టౌన్ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్, మాజీ మేయర్.పునుకొల్లు నీరజ , జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శంకర్ నాయక్, ఖమ్మం కార్పొరేషన్ అధికార ప్రతినిధి బూర్ల లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్ సరస్వతి రవి నాయక్ , 17వ డివిజన్ ధనాల వెంకటరమణ ఎ౦ .జాకీర్, మాదిపాల కోటేశ్వరరావు,27 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్డా నగేష్,నీలం కృష్ణ, పాలూరి తిరుపతిరావు, 28వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ వెంకన్న, ఖమ్మం కార్పొరేషన్ కార్యదర్శి సముద్రాల శ్రీనివాసరావు, ఖమ్మం కార్పొరేషన్ కార్యదర్శి పత్తికొండ శ్రీనివాస్ 29వ డివిజన్ మాజి కార్పొరేటర్ కొప్పెర సరిత ఉపేందర్ , 31వ డివిజన్ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్, బెల్లం సుబ్బారావు, బొమ్మ నాగార్జున, 33 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట ఉమారాణి వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు సాదె శంకర్, 34వ డివిజన్ నాయకులు నల్లపు శ్రీనివాస్, బొమ్మ గాని సైదులు, 35వ డివిజన్ నాయకులు బొమ్మ శ్రీను, 47వ డివిజన్ నాయకులు నాళం సతీష్ డివిజన్ అధ్యక్షుడు ఎస్కే జానిమియా,ఖమ్మం



కార్పొరేషన్ ఈసీ మెంబర్ ఎస్కే జాకీర్ ,48వ డివిజన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజడ్ల సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య , 46వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న, నగర ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ బాణాల లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షుడు ఎస్.కె.రజ్జి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరుబాటను విజయవంతం చెయ్యాలి..

-సర్ ప్రక్రియ ఒ ఎన్నికల సంఘం తీరుపై నిరసన

-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నాగరాజ్ గౌడ్

సందేశం టైమ్స్



నేడు 28 న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టరేట్ ముందు ఉదయం 10:30 గంటలకు టీపీసీసీ ఆదేశాల మేరకు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పోరుబాట నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షడు అంకన్న గారి నాగరాజ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. "ఓట్ల చోరీ" వ్యవహారంలో సి ఈసీ జ్ఞానేష్ కుమార్ వ్యవస్థ వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ, ఆయన రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.నిరసన కార్యక్రమంలో భాగంగా సి ఈ సి శ్రీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణ కు పాటుపడాలన్నదే కాంగ్రెస్ ఉద్దేశం అన్నారు.పారదర్శకమైన ఓటర్ల జాబితా ఎన్నికల ప్రక్రియపై ప్రజాస్వామ్యబద్ధమైన నిరసన వ్యక్తం చెయ్యడం జరుగుతుంధన్నారు.

# పూర్వ విద్యార్థులు సమ్మేళనం 45 ఏళ్ల తర్వాత కలిసిన విద్యార్థులు

- 1981-82 బ్యాచ్ విద్యార్థులు
- సందడిగా గడిపి ఆడి పాడారు




సందేశం టైమ్స్

పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము అన్న పాటను గుర్తు చేస్తూ ఎక్కడెక్కడో స్థిరపడి ఉద్యోగ వ్యాపార రంగాలలో రాణిస్తున్న పూర్వ విద్యార్థులు 45 ఏళ్ల తర్వాత ఒకే చోట కలిసి కబుర్లు చెప్పుకొని కులాసాగా గడిపారు. ఆర్మూర్ పట్టణంలోని నటరాజ్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం 1981- 82 సంవత్సరం పూర్వ విద్యార్థుల స్నేహ సమ్మేళనం జరిగింది. 45 ఏళ్ల కిందట ఆర్మూర్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతిలో ఏ, బి, సి, డి,యు సెక్షన్ లలో 245 మంది విద్యార్థులు కలిసి చదువుకున్నారు. ఆ రోజుల్లో గురువులు క్రమశిక్షణ నేర్పించడంతోపాటు చక్కటి విద్యబోధన చేయడంతో అనేకమంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. మరికొందరు వ్యాపార రంగంలో రాణించి స్థిరపడ్డారు. తల్లిదండ్రులు, గురువుల ఆశీస్సులతో ఉన్నతులమయ్యామని గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకొని, బ్యాచ్ లతోపాటు అందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగి సందడి చేశారు. ఉల్లాసంగా, ఉత్సాహంగా ఆడి పాడి రోజంతా సంతోషంగా గడిపారు. స్నేహితులందరూ కలిసి సామూహిక భోజనం చేసి కబుర్లు చెప్పుకున్నారు. అంతకంటే ముందు తమతో ఉన్న స్నేహితులు మృతి చెందడంతో వారి ఆత్మ శాంతించాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. 45 ఏళ్ల నాటి చదువు, ఆనాటి విశేషాలను గుర్తుచేసుకొని భావోద్వేగానికి గురయ్యారు.జై కిషన్, జి నారాయణ, అల్జాపూర్ చంద్రప్రకాష్, దొండి మహేష్ చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.వ్యాఖ్యాతగా దొంద రాములు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జి నారాయణ, ఎం ప్రదీప్ గుప్తా, బాలకృష్ణ ప్రసాద్ జగదీశ్వర్ వర్మ చరణ్ చిన్నయ్య కర్తన్ విజయ్ పాల్, రూపాలి మురళీ, చేపూర్ నాగేందర్, దొండి మహేశ్వర్, సాత్ పుతే శ్రీనివాస్, జనార్ధన్ చంద్రశేఖర్, అల్జాపూర్ రమేష్, చంద్రయ్య, ఎంజే కుమార్, చిన్నయ్య, గణేష్, అల్జాపూర్ చంద్ర ప్రకాష్, పడాల్ విజయ్, దొండి గణేష్, బాస ప్రసాద్, కమ్మలు గంగాధర్, వైద్య రవీందర్, డీజే గంగా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప్ అభియాన్‌లో మెగా రక్తదాన శిబిరం

సందేశం టైమ్స్



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వాధినేతగా 25 సంవత్సరాల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బీజేవైఎం హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో పరకాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 40 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా సేవ పట్ల తమ బాధ్యతను చాటుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ కార్యక్రమంలో పాల్గొని సేవా కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించారు.అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జ్,హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పేసరు విజయ్ చందర్ రెడ్డి చేతుల మీదుగా వేల్పుల రాజ్ కుమార్ సర్టిఫికెట్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పున్నం వేణు, దేవునూరు మేఘనాథ్ ఆర్.పీ. జయంతి లాల్, గురిజాల శ్రీరామ్ రెడ్డి, యర్రం రామన్న, ముల్కా ప్రసాద్, సిరంగి సతీష్, గోగుల రాజి రెడ్డి, గండు ముఖేష్, గండు పరశురాం, ముత్యాల రాజశేఖర్,సాంబ్రాణి చరణ్, కొత్తపెల్లి శివ, బాణాల శ్రీనివాస్, ప్రవీణ్, సురేష్, బత్తుల సుమంత్, దామసాని మనోజ్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,రక్తదానం ప్రాణదానంతో సమానమని, యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. రక్తదానం ప్రాణదానం సేవే సంకల్పం సమాజమే మన బాధ్యత" అనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది.

# జగన్నాథపురం వరసిద్ధి విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం

సందేశం టైమ్స్

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగ విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా భా.ర.స నాయకులు సోయం వీరభద్రం

ముఖ్య అతిథి సోయం వీరభద్రం ని శాలువ తో సత్కారించిన సొసైటీ గణేష్ ఉత్సవ కమిటీ,గ్రామస్థులు దమ్మపేట మండల కేంద్రం లో వినాయక ఫంక్షన్ హాల్ నందు పొట్టా వారి ఓణీల వేడుక మరియు పంచల వేడుక కార్యక్రమం కి హాజరుఅయిన చిన్నారులను ఆశీర్వధిశీ చిన సోయం వీరభద్రం

ములకలపల్లి (మండలం) జగన్నాథపురం( గ్రామం) లో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా నాయకులు



సోయం వీరభద్రం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు సోయం వీరభద్రం ని శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం లింగాలపల్లి గ్రామానికి చెంధినా పొట్టా రవికుమార్ - నాగమణి దంపతుల కుమార్తె చి"చైత్రశ్రీసాయి" ఓణీల వేడుక వారి కుమారుడు "భువన్ కార్తీక్ సాయి" కి పంచల వేడుక దమ్మపేట మండలం కేంద్రశీ లో వినాయక ఫంక్షన్ హాల్ నందు జరిగే కార్యక్రమంలో పాల్గోని చిరంజీవులను ఆశీర్వధిశీ చిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం.ఈ కార్యక్రమం లో కట్రశీ.స్వామి ధోర మాజీ ఎంపీటీసీ తోకల గోపయ్య,అంకంపాలెం సర్పంచ్ మోకళ్ళ గురుమూర్తి ,కర్నాటి. రమేష్, చారి,సత్యం,వూకే బుల్లిబాబు, వాడే.వెంకటేష్,తాటి జగన్ (రమణ) ,సోయం బొడప్ప,వూకే రవి,మడకం శ్రీనురావు ,లోకేంద్ర,మిడియం. వెంగళరావు,సున్నం శ్రీనివాసరావు,పాయం సూర్యం,ఈసశీ. వెంకటేష్ మరియు యువకులు పాల్గొన్నారు

25

# కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి)ని పదవి నుంచి తొలగించాలి - డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

- సిఇసి ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో ఈనెల 28 తేదీన కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిరసన కొత్వాల.
- కాంగ్రెస్ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి: కొత్వాల

సందేశం టైమ్స్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న కేంద్ర ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్ ని వెంటనే పదవి నుండి తొలగించాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను చేపడుతున్నదని, కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు వివరించాలన్నారు. సిఇసి జ్ఞానేష్ కుమార్ బిజెపి పార్టీ తొత్తుగా వ్యవహరిస్తున్నారని, ఆయనను వెంటనే పదవి నుండి తొలగించాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ వైఖరిని నిరసిస్తూ లికాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో ఈనెల 28 తేదీన కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట ఉదయం 10:00 గంటలకునిరసన కార్యక్రమాలు చేపట్టామని , కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్



సిరిపురపు లలిత కుమారి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.ఎ. జలీల్, నరహరి, బాలు నాయక్, భట్టు మురళి, కార్పొరేటర్లు కాల్వ భాస్కరరావు, డాక్టర్ బి.ఎస్. రావు, నూకల సరిత, సీరపు సుగుణ, దంతేబోయిన నరేష్, ధర్మసోత్ నరేష్. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

24

# స్వతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ..

- 111వ జయంతి ఘనంగా నివాళులర్పించిన డాక్టర్ యాదగిరి

సందేశం టైమ్స్



జవహర్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి డాక్టర్ యాదగిరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ యాదగిరి మాట్లాడుతూ... "స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాట స్ఫూర్తి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు దిక్సూచిగా నిలిచిన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి త్యాగం, స్థైర్యం చిరస్మరణీయం. ఆయన ప్రజాసేవకు, పోరాటాలకు గుర్తుగా ప్రభుత్వం 'శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం' ఏర్పాటు చేయడం ఆయనకు లభించిన తగిన గౌరవానికి నిదర్శనం" అని అన్నారు.పోరాట స్ఫూర్తికి, ప్రజాసేవా నిబద్ధతకు ప్రతీకగా నిలిచి, భావితరాలకు మార్గదర్శకంగా నిలిచిన ఆ మహనీయుని బాటలో నేటి యువత నడవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమం లో వెంకన్న, చంద్రమౌళి, శ్రీధర్, కటికం శ్రీనివాస్, మల్లేష్, శ్రీధర్, పవన్,భాను, కుమార్, వెంకటేష్,సీత కాళిదాసు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక లడ్డూకు రూ.99 వేల ధర

- శ్రీ ఏకదంతాయ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేలం

సందేశం టైమ్స్

శ్రీ ఏకదంతాయ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక లడ్డూ వేలం ఉత్సాహంగా సాగింది. భక్తులు పోటీపడి వేలంలో పాల్గొనగా, బానోతు రవివిజయ, మాజీ సర్పంచ్, రూ.99 వేలతో లడ్డూను దక్కించుకున్నారు. వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే భక్తి, సామాజిక కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు అధ్యక్షుడు బాదావత్ వినోద్‌కుమార్, కోశాధికారి బానోత్ సచిన్, కమిటీ సభ్యులు రమేష్, తరుణ్, వెంకటేష్, ప్రవీణ్, గుణశేఖర్, రాకేష్, గ్రామ సర్పంచ్ బానోత్ దశరథ్ తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులు, దాతలు, కమిటీ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

